# నాగేంద్రుడికి ఘనంగా పూజలు

### ఊరూరా నాగుల చవితి వేడుకలు



**మంథని, అక్టోబర్ 25:** నాగుల చవితి వేడుకలు శనివారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మంథని పట్టణంలోని నాగుల సంధిలో గల నాగమయ్య పుట్ట వద్ద భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం నాలుగు గంటల నుండి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని నూతన వస్త్రాలను, అనేక రకాలైన పదార్థాలతో పాటు పండ్లు ఫలాలు నైవేద్యంగా సమర్పించారు. నాగుల చవితి రోజున ఉపవాసం ఉంది స్వామివారి సేవ చేస్తే సకల గోశాల నివారణ జరుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అలాగే మంథని మండలంలోని ఎంతో ప్రత్యేకత గల గాజులపల్లి లోని నాగమయ్య పుట్టను, కూచిరాజుపల్లెలోని నాగమయ్యను వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఈ రోజున 108 సార్లు శ్రీ నాగేంద్ర య నమః అని జపిస్తే నాగమయ్య కుక్కకు పాత్రులు అవుతారు. అలాగే బియ్యపిండి పాలు చక్కెరతో చేసిన చమిలిని బ్రాహ్మణునికి సమర్పిస్తే నాలుగవత ఎంతో తృప్తి చెందుతుందని శాస్త్రాలలో చెప్పబడింది.

**నాగుల చవితి మంత్రం**

పాములకు చేసే ఏదైనా పూజ నైవేద్యం నాగదేవతలకు చేరుతుందని నమ్ముతారు. అందువల్ల ఈ రోజు ప్రజలు పాములను ఆరాధిస్తారు. అనేక సర్పదేవతలు ఉన్నప్పటికీ 12 మందిని మాత్రం నాగులు చవితి పూజా సమయంలో కొలుస్తారు. అంతేకాకుండా పాముకు పాలను సమర్పిస్తుంటారు. చవితి నాడు సర్పాలను పూజిస్తే కుజ దోషం , కాలసర్ప దోషానికి ఆదిదేవుడు సుబ్రహ్మణ్య స్వామి కాబట్టి నాగుపాము పుట్టకు పూజ చేస్తే కళత్ర దోషాలు తొలుగుతాయని శాస్త్రాలు సూచిస్తున్నాయి. ప్రపంచంలో పాములు ఆకాశం, స్వర్గం, సూర్యకిరణాలు, సరస్సులు, బావులు, చెరువులలో నివసిస్తున్నాయి. ఈ రోజు ఈ సర్పాలను పూజించి ఆశీర్వాదాలు పొందుతారు. నడుము తొక్కితే నావాడు అనుకో, పడగ తొక్కితే పగవాడు కాదు అనుకో, తోక తొక్కితే తోటి వాడు అనుకో నా కంట నువ్వు పడకు నీకంట నేను పడకుండా చూడు తండ్రీ అని నాగమయ్యను వేడుకుంటారు భక్తులు. ప్రకృతిని పూజిచటం మన భారతీయుల సంస్కృతి. నాగుల చవితిరోజు పుట్టలో పాలు పోయడం సంప్రదాయం. పుట్ట నుండి మట్టి తీసుకొని కళ్ళకు, చేవులకు రాసుకుంటే దోష నివారణ జరుగుతుంది.

## కాకతీయ హై స్కూల్ లో డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీ..



**శెనార్తి మీడియా, మంథని :** మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థులు , ఉపాధ్యాయులు కో కరికులర్ యాక్టివిటీలో భాగంగా డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీని నిర్వహించారు. పాఠశాల నుండి మంథని చౌరస్తా వరకు ఈ ర్యాలీని నిర్వహించడం జరిగింది. మంథని పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ డి సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. చిన్న పిల్లలకు ఇలాంటి ఆలోచన రావడము చాలా అభినందనీయమని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లల్లో డ్రగ్స్ వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాన్ని అవగాహన కల్పించాలని అన్నారు. ఇది కరోనా మహమ్మారి కంటే ప్రమాదకరమైనదని దీనిని నిర్మూలించకపోతే వ్యక్తిగతంగా మరియు సమాజానికి తీరని నష్టం వ్యక్తిగతంగా మరియు జరుగుతుందని అన్నారు. దీనిని నిర్మూలించడంలో మా వంతు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ , గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత చెడు దారి పడుతుందని అన్నారు. దీనిని దీనిని నిర్మూలించకపోతే సమాజం పూర్తిగా అసాం ఘిక కార్యక్రమాలకు నిలయమై చెడిపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, స్రవంతి పోలీసులు, పోలీసు అధికారులు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో
# రక్తదాన శిబిరం

**80 యూనిట్ల రక్తం సేకరణ; ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం**



**కరీంనగర్, అక్టోబర్ 25 :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల (పీటీసీ)లో శనివారం "గివ్ బ్లడ్ సేవ్ లైఫ్ " నినాదంతో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వారి త్యాగాల వలనే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని పేర్కొన్నారు. పీటీసీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కళాశాల అధికారులను సీపీ అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్, అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య మాట్లాడుతూ, ఈ క్యాంపు ద్వారా సేకరించిన మొత్తం 80 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ డీఎస్పీ బి. మోహన్, జి. విజయపాల్ రెడ్డి, సి.హెచ్. మల్లికార్జున్, బి గంగాధర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్, రమేష్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరడపల్లిలో ఒకరి ఆత్మహత్య

**శెనార్తి మీడియా, శంకరపట్నం:** మండలంలోని ఎరడపల్లి గ్రామానికి చెందిన కనకం రాజయ్య (67) ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో వైద్యం తీసుకున్నప్పటికీ నయం కాలేదు. దీంతో ఈ నెల 25న ఇంట్లో ఎవరో లేని సమయంలో రాజయ్య చీర సహాయంతో ఇంటి రేకుల షెడ్డు ఇనుప పైపుకు ఉరి వేసి ఆత్మహత్య చేసుకున్నాడని ఏఎస్ఐ తెలిపారు. మృతుడి కుమారుడు కనకం సంపత్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## 'ప్రజల భద్రత కోసమే పోలీసులు'



**శెనార్తి మీడియా, మంచిర్యాల:** పోలీసులున్నది ప్రజల భద్రత కోస మేనని డీసీపీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని ఎం కన్వె న్షన్హాల్లో రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహ కారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. జి ల్లాకు చెందిన యువత, స్వచ్ఛంద సంస్థల నిర్వాహ కులు, ఆటో డ్రైవర్లు, పోలీస్ అధికారులు స్వచ్ఛం దంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డీసీపీ అమరులైన పోలీసుల త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని దా నాల కన్నా రక్తదానం చాలా విలువైందని తెలిపా రు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో రౌడీషీటర్ రి యాజ్ చేతిలో సీసీఎస్ కానిస్టేబుల్ హత్యకు గురి కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా 172 యూనిట్ల రక్తం సేకరించగా రక్త దాతలను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. ఏసీపీ ప్రకాశ్, సీఐలు ప్రమోదవ్, రమణమూర్తి, మహిళా పోలీసే స్టేషన్ సీఐ నరేశ్ కుమార్, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సత్యపాలెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్



**శెనార్తి మీడియా, గోదావరిఖని :** "చదువే విద్యార్థుల జీవితాలను మార్చగలదు. ఉన్నత విద్యను అభ్యసించి తల్లి దండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలి" అని పోలీసులు పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల భాగంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతిక పద్ధతులు, పౌరులు పొందాల్సిన సేవలు, డయల్ 100, షీ టీమ్, సైబర్ నేరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదనంగా రిసెప్షన్, స్టేషన్ రైటర్, వి హెచ్ ఎఫ్ సెట్, టెలి కాన్ఫరెన్స్, ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్, పార్ట్ మ్యాప్, ఆయుధాల భద్రపరిచే గది, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్, మోటార్ వాహన చట్టాలు, మైనర్ డ్రైవింగ్ నిషేధం, బందోబస్తు విధానాలు, సమాజంలో పోలీసుల పాత్ర, కర్తవ్యాలపై కూడా విద్యార్థులకు వివరించారు. నేర నివారణలో పోలీసుల పాత్రను వివరించడంతో పాటు, ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ ద్వారా నేరస్తులను గుర్తించే విధానం, ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ఏదైనా నేరం జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి, సమస్యలు ఎదురైనప్పుడు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని విద్యార్థులను సూచించారు. బాధితులకు భరోసా కలిగించేలా పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేశామని, వచ్చిన వారి సమస్యలను తెలుసుకుని పై అధికారుల సహకారంతో చట్టపరమైన పరిష్కారం చూపుతున్నామని అధికారులు తెలిపారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా కెమిస్ట్రీ వీక్ సంబరాలు..



**కరీంనగర్, అక్టోబర్ 25 :** విద్యా రంగంలో రసాయన శాస్త్రానికి చాలా విశిష్టత ఉన్నదని, రసాయన శాస్త్రం ద్వారా అనేక విషయాలను తెలుసుకోగలుగుతామని తద్వారా దైనందిన జీవిత కార్యకలాపాలను సైతం చాలా సులభంగా కొనసాగించగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అధ్యక్షోపన్యాసం చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ప్రిన్సిపాల్ రచయిత డాక్టర్ కెప్టెన్ బి.మధుసూదన్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాల హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయన అణువులు అద్భుత రసాయన, భౌతిక ధర్మాలతో మన జీవనశైలిని సులభతరం చేస్తున్నాయని పేర్కొన్నారు. రసాయన శాస్త్రంలో అనేక పరమాణు అణువుల లోతుల్లో దాగిన రహస్యాలను అర్థం చేసుకోవాలని, ఆ విషయాలను చాలా సంగ్రహంగా, విశ్లేషణాత్మకంగా తెలుసుకున్నట్లయితే అనేక ఆవిష్కరణలకు బీజం వేయవచ్చని వారు తెలిపారు. విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించి రసాయన శాస్త్రంలో నూతన అధ్యాయాలకు శ్రీకారం చుట్టారని వారు చెప్పారు. వైద్యం, వ్యవసాయం, శక్తి కొత్త పదార్థాల తయారీకి రసాయనశాస్త్రం చాలా దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు, ప్రధానంగా రోజువారి కార్యకలాపాలలో ఉపయోగిస్తున్నటువంటి పలు వస్తువులను మరియు ఆరోగ్య సంరక్షణకై ఉపయోగిస్తున్నటువంటి పలు ఔషధాలను సైతం రసాయన శాస్త్రం ద్వారా అభివృద్ధి పరుస్తామని వారు తెలియపరచారు. కూడు, గూడు, గుడ్డ రసాయన పదార్థాలే అని, రసాయన శాస్త్రంలో పట్టు సాధింప చేయడానికి, పెంపొందించడానికి అణువుల మధ్య బంధాలను తెలిపేది రసాయన శాస్త్రమని, వివిధ ఆకృతులను సైతం రసాయన శాస్త్రంలో మనం తెలుసుకుంటామని చాలా ఉత్సాహపరిచేటువంటి విషయాలను రసాయన శాస్త్రం ఒకటి అని గుర్తు చేశారు. మన దేశంలోని ప్రముఖ రసాయన ప్రముఖ శాస్త్రవేత్తలైన హరి గోవింద్ గుయానా, సత్యేంద్రనాథ్ బోస్, రామకృష్ణన్, సి.వి.రామన్ తదితరులు రసాయన శాస్త్రంలో నిష్ణాతులుగా ఖ్యాతి గడించారని మరియు అనేక విషయాలను ఆవిష్కరింప చేశారని గుర్తు చేశారు. ఈ శాస్త్రంలోని ప్రధాన విషయాలైనా విశ్లేషణాత్మకంగా ప్రయోగాత్మకంగా తెలుసుకోవడం ద్వారా ఎన్నో కొత్త విషయాలను వస్తువులను కనుగొంటామని వారు చెప్పారు. ప్రతి విద్యార్థి రసాయన శాస్త్రంలో నైపుణ్యం సాధించే విధంగా పలు ప్రక్రియలను కొనసాగి పట్టు సాధించారని అభిప్రాయపడ్డారు ముఖాముఖిలో భాగంగా పలు బోధనా పద్ధతులను విద్యార్థులకు తెలియపరచి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు మరియు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాది నిరోదక టీకాల పంపిణీ కార్యక్రమం



**మంథని, అక్టోబర్ 25 :** మంథని మండలములో పాడి పశువులలో వ్యాదులు ప్రభలుతున్న దృష్ట్యా పక్షం రోజూలపాటు జరుగనున్న 7వ విడత గాలికుంటు వ్యాది నిరోదక టీకాలలో కార్యక్రమంలో భాగంగా కన్నాల గ్రామంలో దాదాపు 69 గోజాతి, 95 గేదేజాతి పశువులకు పశువైద్య సిబ్బంధి ఆద్వర్యంలో టీకాలు వేయడం జరిగిందని మండల పశు వైద్య అధికారి డాక్టర్ టీ.రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం పర్యవేక్షణలో భాగంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ విజయ భాస్క మరియు మంథని మండల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఇన్‌ఛార్జ్ సీనియర్ డాక్టర్ శ్రీదేవి సందర్శించారు.

**జిల్లా పశుసంవర్ధక అధికారి మాట్లాడుతూ**

6 నెలలు మాత్రమే వ్యాధి నిరోదక గల ఈ టీకా ను 6 నేలలు దాటిన అన్నీ గోజాతి (ఆవులు, ఎద్దులు), గేదే జాతి(పెయ్యలు, గేదెలు, దున్నలు) పశువులలో ఈ గాలికుంటు టీకా తప్పనిసరిగ ఇప్పించాలని కోరారు. లేనిచో పాడి పశువుల లో జ్వరం సోకి నీరసించి, నోట్లో పొక్కులు ఏర్పడి, కాలి గిట్టెల నందు పుండ్లు ఏర్ప డి నోప్పితో భాదపడును మరియు పాలదిగుబడి తగ్గి ఆర్దిక నష్టం వాటిల్లును అంతే గాకా సరిగ మెయలేక కొన్నీ సార్లు మృత్యువు వాత ఏర్పడును. కావున పాడి రైతులు తప్పనిసరిగ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ పశువైద్య సిబ్బంధి హన్మండ్లు విఎల్ఓ, అజయ్, శ్రీనివాస్ వ్యాక్సినేటర్,లు పాడి రైతులూ పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో బోరుబావి ప్రారంభం



**శెనార్తి మీడియా, శంకరపట్నం:** శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో ఎంపీ నిధుల ద్వారా వేసిన బోరుబావిని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ప్రారంభించారు. తదుపరి బిజెపి మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేయగా, హాస్పిటల్ కు వస్తున్న రోగుల అవసరాలను తీర్చేందుకు బోర్ ఏర్పాటు చేసినందుకు బండి సంజయ్ కుమార్ కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, నాయకులు జంగ జైపాల్, దాసరపు నరేంద్ర, కొయ్యడ అశోక్, రాసమల శ్రీనివాస్, బిజిలి సారయ్య, కనకం సాగర్, పడాల వెంకటలక్ష్మి, బొజ్జ సాయి ప్రకాష్, గూళ్ల రాజు, తోట అనిల్, పంజాల అనిల్, గొల్లిపెల్లి వెంకటేశం, నర్సయ్య, తాడవేణి రవి, సంపత్, సుపర్వైజర్ అనిల్, ఏ.ఎన్.ఎం. శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.